విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వరంగల్ సీపీ అంబర్‌కిశోర్ ఝా

యువత మత్తుకు బానిసై భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దు

వరంగల్ సీపీ అంబర్‌కిశోర్ ఝా

జనగామరూరల్, జూలై 25: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా అన్నారు. గురువారం మండలంలోని యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు వినియోగిస్తే జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కొందరు క్షణికావేశంలో మత్తు తీసుకొని నిండు జీవితాల ను బుగ్గిపాలు చేసుకుంటున్నారని, జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోతున్నారని తెలిపారు. డబ్బు కోసం గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారని, ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలి కావొద్దని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు తమ కుమారుడి నడవడికపై పర్యవేక్షణ ఉండాలన్నారు. మత్తు పదార్థాలు, గంజాయి నిషేధంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఎక్కడైనా అమ్మినట్లు తెలిస్తే సమాచారం అందించాలని, వెంటనే నిషేధించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు. డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి, ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మ, నార్కోటిక్ విభాగం ఏసీపీ సైదులు, కళాశాల డైరెక్టర్ విజయపాల్ రెడ్డి, డాక్టర్ సిద్ధారెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రఘుపతిరెడ్డి, మహేందర్‌రెడ్డి, సాయిరమణ, జనగామ డివిజన్ ఎస్సైలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామ డీసీపీ కార్యాలయానికి సీపీ

జనగామ, జూలై 25 (నమస్తే తెలంగాణ) : వెస్ట్ జోన్ జనగామ డీసీపీ కార్యాలయాన్ని గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా సందర్శించారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సీపీకి పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడారు.

హోటళ్లు, రెస్టారెంట్లలో సివిల్ సప్లయ్ తనిఖీలు

స్వాధీనం చేసుకున్న సిలిండర్లతో అధికారులు

జనగామ, జూలై 25 (నమస్తే తెలంగాణ): జనగామలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎం రోజారాణి ఆధ్వర్యంలో గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. గృహ అవసరాలకు ఉపయోగించాల్సిన గ్యాస్ సిలిండర్లను వివిధ హోటళ్లలో వినియోగించడాన్ని గుర్తించిన పౌరసరఫరాల శాఖ డీటీఈలు శ్రీనివాస్, జీ దేవా 22 భారత్ గ్యాస్ కంపెనీ, 4 ఇండెన్ కంపెనీకి చెందిన మొత్తం 26 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. భద్రత కోసం జనగామ వీరభద్ర గ్యాస్ ఏజెన్సీకి అప్పగించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారి రోజారాణి మాట్లాడుతూ.. గృహ అవసరాల కోసం ఉపయోగించే సిలిండర్లను వ్యాపార సంస్థలు, హోటళ్లు, బిర్యానీ హబ్, బిర్యానీ పాయింట్లలో వినియోగించరాదని, అలాంటి చర్యలకు పాల్పడితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్నఎంపీడీవో

బచ్చన్నపేట, జూలై 25: విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించి, వారి అభ్యున్నతికి పాటుపడాలని ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సకల వసతులు కల్పించాలని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు వ్యవహరించాలన్నారు. సర్కారు విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలతో పాటు సకల వసతులు కల్పిస్తున్నదన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. హెచ్ఎం వెంకట్‌రెడ్డి, నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్, బిల్ కలెక్టర్ చక్రదర్, మురళి, ఉపాధ్యాయులు పృథ్వీరాజ్, నర్సింహారెడ్డి, రామచంద్రం పాల్గొన్నారు.

28లోపు రుణాలను రెన్యువల్ చేయాలి

వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో కొమురయ్య

లింగాలఘనపురం, జూలై 25: బ్యాంకర్లందరూ ఈ నెల 28 లోపు రైతుల రుణాలను రెన్యువల్ చేయాలని జనగామ ఆర్డీవో కొమురయ్య అన్నారు. గురువారం జనగామలోని నవాబుపేట కెనరా బ్యాంకు, నెల్లుట్లలోని నవాబుపేట కెనరాబ్యాంకు జనగామలోని కోఆపరేటివ్ బ్యాంకును ఆయన సందర్శించారు. రైతు రుణమాఫీ నిధుల విడుదల వివరాలను పరిశీలించి మాట్లాడారు. మండలంలో రూ.లక్షలోపు 1,829 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, ఇందు కోసం ప్రభుత్వం రూ.9.38 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులున్నా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ వినయలత, మేనేజర్ సంతోష, ఏవో వెంకటేశ్వర్లు, సీఈవో శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

Balaji Institute of Technology & Science
(AUTONOMOUS)
ISO 9001:2015 Certd. Inst. Estd.: 2001
Laknepally, NARSAMPET, Warangal : 9866078590, 9866050044
Accredited by NBA (UG: CE, EEE,ME, ECE & CSE) & NAAC A+ grade
SPOT ADMISSIONS
B.Tech-II Yr. LATERAL ENTRY
The Candidates who have qualified in TGECET-2024 and possessing 44.5% and above (for OC) and 39.5% and above for (BC, SC, ST) in the relevant Diploma/ B.Sc. Examination are informed to attend the Institutional spot admissions for admission in to B.Tech II year Lateral Entry on 30.07.2024 at 10:00 am at the institute office for the vacant seats.
Attend with all Original Certificates, 1 set of Xerox copies and necessary fees.
The spot admissions will be made as per the guidelines issued by the Convener, TGECET-2024,
Courses : CIVIL, EEE, MEC, ECE, CSE, CSW, CSM, CSO & CSD
College Buses and Separate Hostel for Boys & Girls with in Campus - PRINCIPAL

SUMATHI REDDY INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Learning at its best
(SR Educational Academy)
College Code | SRIW
Ananthasagar, Hasanparthy, Hanumakonda - 506 371
Email: principal@sritw.org, www.sritw.org
Mobile: +91 90526 36390, 96181 22472
Approved by AICTE | Affiliated to JNTUH | Accredited by NAAC with 'A' Grade | Accredited by NBA
SPOT ADMISSIONS : ECET 2024-25
Few seats are available in II-B.Tech (Lateral Entry) CSE, CSE(AI&ML) and CSE(DS), CSE(Cyber Security) and ECE branches for the academic year 2024-25. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for Spot Admissions on 30.07.2024 at 10:00a.m. Students are advised to attend Spot Admissions with all original certificates and necessary fee. Admissions will be made as per the guidelines issued by the Convenor, TSECET-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for fee reimbursement/scholarship.
Date:26.07.2024 Sd/- Secretary & Correspondent

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీప్రైమరీ విద్య

- సెంటర్లను ఆధునీకరించి పూర్వ ప్రాథమిక విద్యానిలయాలుగా మార్చాలి
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ, జూలై 25 (నమస్తే తెలంగాణ): అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యానిలయాలుగా ఆధునీకరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్‌కుమార్‌తో కలిసి అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమికవిద్యను బలోపేతం చేసేందుకు సెంటర్లలో కల్పించాల్సిన మౌలిక వసతులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 695 అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కేంద్రాల్లో వేసే పెయింటింగ్ చిన్నారులకు విద్యా బోధన సులభం గా అర్థమయ్యే విధంగా ఉండాలని, గోడలపై పెయింటింగ్ రూపకల్పన వినూత్నంగా ఉండాలని, అందుకు సంబంధించిన వివరాల నివేదికను సమర్పించాలన్నారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, లైట్లు, ఫ్యాన్లు, ప్రహరీ, తాగునీరు, సంపులు, ట్యాంకులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు వంటి సౌకర్యాల పనులు నాణ్యతతో చేపట్టాలని పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, తరగతి గదులను వినూత్న పద్ధతిలో తీర్చిదిద్దాలన్నారు. వసతుల కల్పనకు పూర్తి బడ్జెట్ ప్లాన్ నివేదికను అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీడబ్ల్యూవో జయంతి, డీఈవో రాము, పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీకాంత్, సీడీపీవోలు ఫ్లోరెన్స్, రమాదేవి పాల్గొన్నారు.

దేవాదుల ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి ప్రాజెక్టు పనులు, చెక్‌డ్యాంలు, జాతీయ రహదారుల నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియపై సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల, సర్వే, రహదారుల శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. తొలుత దేవాదుల ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తూ ప్రస్తుత పనులు ఏ స్థాయిలో ఉన్నాయో పూర్తి వివరాలివ్వాలని, ఇంకా కావాల్సిన నిధులపై ప్రతిపాదనలు అందించాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులపై నివేదికలు అందజేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనులు చేయాలన్నారు. గౌరవెల్లి కెనాల్ కింద 322 ఎకరాల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న రహదారుల నిర్మాణ పనులు, ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ, పేమెంట్లను ఆగస్టు 8లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మినీ టెక్స్‌టైల్ పార్క్, టీఎస్ఐసీకి సంబంధించి భూసేకరణను వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీవో కొమురయ్య, సర్వే ఏడీ కొండల్‌రెడ్డి, రెవెన్యూ, నీటిపారుదల, సర్వేశాఖల ఈఈలు, ఎస్ఈలు, డీఈలు పాల్గొన్నారు.

రేపు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

జనగామ, జూలై 25 (నమస్తే తెలంగాణ): జనగామ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు ఈనెల 27న ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 16, 18, 20 సంవత్సరాల మెన్, ఉమెన్ అథ్లెట్లను ఎంపిక చేస్తారని, ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 7న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు శనివారం ఉదయం 9 గంటలకు జననధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు. అన్ని వయస్సు వారికి జావెలిన్ త్రో 100 మీటర్లు, 400 మీటర్ల పరుగులో ఎంపికలు జరుగుతాయని, వివరాలకు గంగిశెట్టి మనోజ్‌కుమార్ ఫోన్ నంబర్ 98850 46437, ఆవుల అశోక్ ఫోన్ నంబర్ 99124 53220, వంచ చంద్రశేఖర్‌రెడ్డిని 77995 52233 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఆలయంలో మైక్‌సెట్ చోరీ

జఫర్‌గఢ్, జూలై 25: మండల పరిధి ఉప్పుగల్లు మల్లికార్జునస్వామి ఆలయంలోని గణేశ్ గుడిలో మైక్‌సెట్ చోరీ జరిగిందని ఆలయ ప్రధాన పూజారి ప్రదీప్ శర్మ, ఆలయ చైర్మన్ గడ్డం రాజుగౌడ్ తెలిపారు. బుధవారం రాత్రి గుడి తలుపులను మూసి తాళాలు వేశారు. గురువారం ఉదయం వెళ్లి చూసేసరికి గుడి తాలాలు పగులగొట్టి ఉన్నదని, మైక్‌సెట్ కనిపించలేదన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలుపగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రాజమౌళి తెలిపారు.

తహసీల్దార్‌కు సన్మానం

జఫర్‌గఢ్, జూలై 25: మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బాశెట్టి హరిప్రసాద్‌ను గురువారం పలువురు సన్మానించారు. మాజీ జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మైత్రి సంఘం సభ్యులు, నాయకులు తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రమేశ్, అంజయ్య, మల్లేశం, విజయ్‌కుమార్, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రఘునాథపల్లి, జూలై 25: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి కమల్‌హాసన్ అన్నారు. గురువారం మండలంలోని వెల్దిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 90 మందికి పరీక్షలు చేసి మందులు అందజేసి మాట్లాడారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పిచ్చి మొక్కలు తొలగించి, నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్యాంసుందర్, సూపర్ వైజర్ బిక్కు నాయక్, హెల్త్ ఇన్‌స్టిటెంట్ పాండారి, ముస్తఫా, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, వైద్యసిబ్బంది యశోద, కల్పనాదేవి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

దేవరుప్పుల, జూలై 25: మండలంలోని చినమడూరు శివారులోని ఓ ఇంట్లో పేకాడుతున్న వారిని పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. చినమడూరు రోడ్డులో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో శివారులోని ఓ ఇంట్లో పరిశీలించగా ముగ్గురు వ్యక్తులు పేకాడుతూ కనిపించడంతో వారిని పట్టుకుని రూ. 5,750 వేలతో పాటు ప్లేయింగ్ కార్డులకు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేసిన వారిపై కేసు నమోదు

చిల్పూరు, జూలై 25: పోలీస్‌స్టేషన్ ఎదుట ఈ నెల 11న ఆందోళన చేసిన వారిపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు చిల్పూరు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. జఫర్‌గఢ్‌లోని కేజీబీవీలో పదో తరగతి చదువుతున్న సందల శైలజ(16) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని, తండ్రి శివకుమార్ పక్కన ఖననం చేసే క్రమంలో శైలజ అమ్మ తరపు బంధువులు తండ్రి శివకుమారే కూతురిని హత్య చేశాడని ఆరోపిస్తూ అతడిపై దాడికి ప్రయత్నించారు. దీంతో శివకుమార్ తనకు రక్షణ కల్పించాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. వారంతా శైలజ మృతదేహంతో పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఎస్సై ముత్యం రాజేందర్ ఎంత చెప్పినా వారు వినకపోవడంతో పోలీసుల విధులకు అటంకం కలిగించిన మచ్చ విజయ్, మచ్చ నరశ్, మచ్చ దయాకర్, మచ్చ శ్రీకాంత్, మచ్చ రాజశేఖర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీకాంత్

మోడల్ పాఠశాలలో శిక్షా సప్తాహ సంబురాలు

జఫర్‌గఢ్, జూలై 25 : మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో శిక్షా సప్తాహ సాంస్కృతిక సంబురాలను గురువారం ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్ అధ్యక్షత వహించగా కార్యక్రమ ఇన్‌చార్జి కందగట్ల గణేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సాహిత్య, సాంస్కృతిక క్లబ్(సమూహం) ఆధ్వర్యంలో శిక్షా సప్తాహ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలలో సాంస్కృతిక సంబురాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతాయన్నారు. అనంతరం పాటలు, పద్యాలు పాడి అలరించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహిత్య, సాంస్కృతిక క్లబ్ కోఆర్డినేటర్, తెలుగు ఉపాధ్యాయులు మహేందర్, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు జానీనాయక్, కిరణ్ కుమార్, రాజు, రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన మాంసం విక్రయించాలి

మటన్ షాపులో తనిఖీ చేస్తున్న మున్సిపల్ అధికారులు, పశు వైద్యాధికారులు

జనగామ, జూలై 25 (నమస్తే తెలంగాణ): జిల్లా కేంద్రంలోని పలు మాంసం విక్రయ దుకాణాల్లో గురువారం మున్సిపల్ శానిటరీ విభాగం, పశు వైద్యాధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. మండల పశువైద్యాధికారి శ్రీకాంత్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు, జవాన్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో మటన్ షాపుల్లో శుభ్రత, నిల్వచేసిన మాంసం వంటి అంశాలను పరిశీలించారు. షాపుల వద్ద పరిశుభ్రత పాటించాలని, ప్రజలకు నాణ్యమైన మాంసం విక్రయించాలని ఆదేశించారు. గొర్రెలను కబేళా(స్లాటర్‌హౌస్)లోనే వధించాలని, రోగాలబారిన పడిన గొర్రెలు, మేకల మాంసాన్ని విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ లేని దుకాణాదారులు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కొడకండ్ల, జూలై 25: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని రంగాపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద గురువారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. సుర్యాపేట జిల్లా అర్వపల్లి మండల కేంద్రానికి చెందిన జయంత్ (22), సాయికృష్ణ(23) కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం నుంచి కొడకండ్లకు బైక్‌పై వెళ్తుండగా రంగాపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద తొర్రూరు వెళ్లే ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. దీంతో జయంత్, సాయికృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. దవాఖానకు తరలిస్తుండగా సాయికృష్ణ మృతి చెందాడు. జయంత్‌ను వరంగల్‌లోని దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

ఎంపీడీవో మధుసూదన్‌ను సన్మానిస్తున్న అధికారులు

ఇన్‌చార్జి ఎంపీడీవోగా మధుసూదన్ బాధ్యతల స్వీకరణ

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 25: స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఎస్ మధుసూదన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వతించిన ఉమాదేవి బదిలీపై వెళ్లగా, చిల్పూర్ మండల ఎంపీవోగా విధులు నిర్వస్తిస్తున్న మధుసూదన్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యం, ఇప్పగూడం పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ రమేశ్, కార్యాలయ సిబ్బంది ఎంపీడీవోను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

చిల్పూరు, జూలై 25: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని చిల్పూరు తహసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి సరస్వతి పరిశీలించారు.

మీదికొండ పాఠశాలలో..

స్టేషన్ ఘన్‌పూర్: మండలంలోని మీదికొండ ప్రభుత్వ పాఠశాలలో మధ్యహ్న భోజనాన్ని గురువారం డీఎల్‌పీవో వెంకటప్రసాద్ ఎంపీవో సుధీర్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఉపాధ్యాయులు మధ్యహ్న భోజనాన్ని పరిశీలించాలని ఆయన సూచించారు.

చిల్పూరు: భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సరస్వతి

సీఎంఆర్ తరలింపును ఆగస్టు 31లోగా పూర్తిచేయాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్

జనగామ, జూలై 25 (నమస్తే తెలంగాణ) : సీఎంఆర్ తరలింపు ప్రక్రియను ఆగస్టు 31లోగా పూర్తిచేయాలి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ అదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని చాంబర్‌లో సంబంధిత రైస్‌మిలర్ల అధ్యక్ష, కార్యదర్శులతో ఆయన సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి తరలించే ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్, రబీ 2023-24 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని ప్రతిరోజూ లక్ష్యాల వారీగా ఎఫ్‌సీఐ (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)కి తరలించాలన్నారు. సమావేశంలో డీసీఎస్‌వో రోజారాణి, డీఎం ప్రసాద్, డీటీ పౌర సరఫరాలశాఖ ఈ శ్రీనివాస్ జీ దేవా, మిల్లర్ల అధ్యక్షులు పజ్జురి జయహరి, బెల్దె వెంకన్న, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, ముత్తయ్య, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్ల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

కేంద్రం విధానాలతో రైతులకు నష్టం

జఫర్‌గఢ్, జూలై 25: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రైతులకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షుడు పిన్నింటి సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ రైతులను, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మోసం చేసేవిధంగా ఉందన్నారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని, బడ్జెట్‌ను సవరించాలని డిమండ్ చేసారు. రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. సమావేశంలో పిన్నింటి సమ్మయ్య, కుమార్, నాగరాజు, ఐలయ్య, రాజు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

బచ్చన్నపేట, జూలై 25: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని బచ్చన్నపేట ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామ పూర్వ విద్యార్థి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొట్టె కనకయ్య సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు చేయూత ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి పోటీతత్వంతో చదవాలని, అప్పుడే ఉన్నతస్థాయికి ఎదుగుతారన్నారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సాయం చేసేందుకు ముందుంటానని కనకయ్య అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రం, పృథ్వీరాజ్, నర్సింహారెడ్డి, బాలరాజ్, యాదగిరి, లక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

'రైతుబీమా'కు దరఖాస్తు చేసుకోవాలి : ఏఈవో

చిల్పూరు, జూలై 25: రైతుబీమా నమోదు చేసుకోని మండలంలోని చిన్న పెండ్యాల, రాజవరం, నష్కల్, వంగాలపల్లి గ్రామల్లోని రైతులు దరఖాస్తులు అందజేయాలని ఏఈవో వినయ్ కుమార్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డులో వారి జాబితా అతికించామని, అందులోని రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డుల జిరాక్స్, రైతు బీమా ఫారంతో ఈ నెల 28లో నమోదు చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో చిల్పూరు ఉత్సవ కమిటీ ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి, నాయకులు భిక్షపతి, కొమురయ్య, చందర్, జపయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో వన మహోత్సవం

మొక్కలు నాటిన అధికారులు

జనగామ, జూలై 25 (నమస్తే తెలంగాణ): వన మహోత్సవంలో భాగంగా గురువారం జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్ స్వాతి ఆధ్వర్యంలో డిపో ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి జిల్లా రవాణాశ